విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, జనవరి 2025

ఉద్యోగస్తులపై రాజకీయ కక్ష సాధింపు మానుకోవాలి

- ఉపాధ్యాయుడు రాజు నాయక్ సస్పెన్షన్ రద్దు చేసి విధుల్లోకి తీసుకోవాలి
- డీఈఓకి వినతిపత్రం అందజేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఎస్. రాజునాయక్ పై ఉన్న సస్పెండ్ రద్దుచేసి విధులను తీసుకుని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. రంగనాయుడు నంద్యాల జిల్లా డీఈవో జనార్దన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ బనగానపల్లెలో గత ప్రభుత్వం అధికారపార్టీ నాయకులకు అనుకూలంగా పనిచేశారని, రాజకీయ కక్షతో స్థానిక మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి వారి అనుచరులు గతంలో మేము చెప్పినది వినలేదనే సాకుతో లేనిపోనివి చెప్పి బాలుర జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కె. రాజునాయక్‌ను ఉన్న ఫలంగా సస్పెండ్ చేయడంతో వారి కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని ఆవేదనతో తెలిపారు. రాష్ట్రంలో సస్పెండ్ చేసిన ఉద్యోగులకు సగం జీతం ఇవ్వాలన్న నిబంధన ఉన్నప్పటికీ గత ఆరు నెలలుగా ఆ సగం జీతం కూడా ఇవ్వలేదని, ఇప్పటికైనా బనగానపల్లె ఎమ్మెల్యే, రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ.జనార్ధనరెడ్డి, నంద్యాల డిఈఓ జనార్ధనరెడ్డి మానవతా దుకృపంతో రాజు నాయక్ పై ఉన్న సస్పెండ్ ఎత్తివేసి వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని తెలిపారు.

రైతులను ఆదుకునేందుకే గోకులం షెడ్లు

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద రైతులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి అభినందనలు తెలిపారు. 5ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు గోకులంకు అర్హత కలిగిన ప్రతి రైతుకి ఈ పథకం వర్తింప జేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, రైతులందరూ గోకులం షెడ్లు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణ, ఏపీవో రేష్మ, టెక్నికల్ అసిస్టెంట్ మక్బూల్ హుస్సేన్, పివి కుమార్ రెడ్డి, వెంగన్న , ఉమామహేశ్వరయ్య, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోకులం షెడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నందికొట్కూరు : నియోజవర్గ పరిధిలోని మల్యాల, బొల్లవరం, రోల్లపాడు గ్రామాలలో నూతనంగా నిర్మించినటువంటి మినీ గోకులం షెడ్లను శనివారం నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నియోజవర్గ టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు, టీడీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, రాఘవరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు స్వామి రెడ్డి, అయ్యన్న, ఎంపీడీవోలు సుబ్రమణ్య శర్మ, దశరథ రామయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాల డైరీ ఛైర్మన్ ఎన్నిక వాయిదా

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చిన్న వంగలి గ్రామంలోని పాల డైరీ ఛైర్మన్ ఎన్నిక వాయిదా వేసినట్లు మేనేజర్ ఈశ్వరయ్య శనివారం తెలిపారు. ఈనెల 3న చిన్న వంగలి గ్రామంలో జరిగిన పాల డైరెక్టర్ల ఎన్నిక ఉద్రిక్తంగా మారడంతో శాంతి భద్రతల దృష్ట్యా ఎన్నికలను వాయిదా వేశారు. తిరిగి చాగలమర్రి లోని పాల కేంద్రం వద్ద శనివారం తాత్కాలిక పాల డైరీ ఛైర్మన్ ఎన్నిక కోసం ఇరువర్గాలకు చెందిన పాల డైరెక్టర్ల సమావేశం నిర్వహించారు. అయితే టిడిపి,వైసిపి వర్గాలకు చెందిన డైరెక్టర్ల కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు మేనేజర్ పేర్కొన్నారు.తిరిగి ఎన్నికల తేదీ ప్రకటిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు.

ప్రారంభమైన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైలం మహా క్షేత్రంలో మకర సంక్రాంతి పుణ్యకాలాన్ని పురస్కరించుకొని ఏడు రోజుల పాటు నిర్వహించే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు యాగశాల ప్రవేశంతో శనివారం ఉదయం ఆలయ అధికారులు ప్రారంభించారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ఈ ఏడు రోజులపాటు ప్రతిరోజు విశేషాలు ప్రత్యేక పూజలతో పాటు వాహన సేవలు గ్రామోత్సవం నిర్వహిస్తారు. యాగశాల ప్రవేశము వేద స్వస్తి శివసంకల్పము గణపతి పూజ చండీశ్వర పూజ కంకణ పూజ కంకణ ధరణ అఖండ స్థాపన సాయంకాల పూజల్లో భాగంగా అంకురార్పణ ధ్వజారోహణ కార్యక్రమాలను ఆలయ అర్చక వేద పండితులు శాస్త్రోక్తకంగా నిర్వహించారు.లోక క్షేమాన్ని కాంతిస్తూ అర్చక స్వాములు సంకల్పం పట్టించారు. చరాచర సృష్టికి సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ ధ్వజ స్తంభానికి ద్విజపతా కానీ ధ్వజ స్తంభానికి ఆవిష్కరించి సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రిపబ్లిక్ డే సందర్భంగా నంద్యాల పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల బ్యాడ్మింటన్ (షటిల్) టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో మిక్స్ ట్రిబుల్ టోర్నమెంట్ ఉదయం 6 గంటల నుండి రాత్రి 11గంటల వరకు ఫ్లడ్ లైట్స్ వెలుతురులో, క్లబ్ ఆవరణలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల క్రీడా కారులు తమ యొక్క పేర్లు నమోదు చేసుకొని పోటీల్లో పాల్గొనాలని క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఇంటి ఆది నారాయణ, కార్యదర్శి శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఖాన్ తెలిపారు. క్రీడాల్లో గెలుపొందిన క్రీడాకారులకు దాదాపు రూ.65వేలు ప్రైజ్ మనీని శాంతిరాం విద్యా సంస్థల ఎమ్‌డి మిద్దె శివరాం స్పాన్సర్ చేస్తున్నట్లు వారు తెలిపారు. మరిన్ని వివరాలకు ఖాన్ 703 2895577 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

యోగి వేమన పద్యాలు ప్రపంచానికి ఆదర్శం

విశాలాంధ్ర - బనగానపల్లె : మండలం పలుకూరు గ్రామంలో స్థానిక రామాలయం నందు జెకె ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెఎస్ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో యోగి వేమన విశిష్టత తెలుగు భాషా విశిష్టత పుస్తక పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా యోగివేమన చిత్రపటానికి పూలమాల వేసిన బ్రహ్మానంద చారి అనంతరం సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ యోగి వేమన పద్యాలు ప్రపంచాన్ని ఆదర్శం అని ఆయన పద్యాల ద్వారా ప్రపంచానికి మంచి నీతి సందేశం అందించారని యోగి వేమన విశిష్టతను గురించి ఐదో తరగతి నుంచి పీజీ వరకు పాఠ్యాంశాలు ప్రవేశపెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకువిజ్ఞప్తి చేశారు. తెలుగు భాషా సంఘం అధ్యక్షుడు రాజు ,విద్యుత్ శాఖ అధికారి కృష్ణమాచారి, చంద్ర భాషా మద్దిలేటి రాముడు, పకీర పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను నిర్మూలన చేద్దాం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ఆయుష్మాన్ ఆరోగ్య మందిర విభాగం ఆత్మకూరు పట్టణంలో శివప్రియ నగర్ క్యాన్సర్ ఇంటింటికి పోయి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సు సుబ్బలక్ష్మి మాట్లాడుతూ క్యాన్సర్ సంబంధించి దగ్గు, చెమట, జ్వరం, తుములు, కళ్ళు షుగర్, బిపి నర్సు ఎటువంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం ఆయుష్మాన్ ఆరోగ్య భాగంగా ఏవైనా ఉంటే ఆసుపత్రికి వచ్చి చెక్ అప్ చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. మెరుగైన వైద్యం డాక్టర్స్ అందిస్తారని, ఎటువంటి రోగాలు కూడా ఉన్న చెప్పండి ఇంటింటి ప్రచారం ఆన్లైన్ ప్రక్రియ కొనసాగించారు.

పంట రుణ ప్రణాళిక సిద్ధం చేయండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : 2025-26 ఆర్థిక సంవత్సర పంట వార్షిక రుణ ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులు, బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. కలెక్టర్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ పథకాల రుణ ప్రణాళిక రూపకల్పనపై సంబంధిత అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో నాబార్డ్ జేడీఎం సుబ్బారెడ్డి, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, ఎల్ డిఎం రవీంద్ర కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి గోవిందు నాయక్, మత్స్యశాఖ జెడి రాఘవరెడ్డి, ఏపీజీబీ రీజినల్ మేనేజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రైతులు ఏ ఏ పంటలు వేసుకుంటారు. ఏ పంటకు ఎంత రుణం వస్తుంది, తదితర అంశాలను విశ్లేషించి నివేదికలు తయారు చేయాలని కలెక్టర్ వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో సిసిఆర్సి కార్డులు మంజూరు చేసిన కౌలు రైతులందరికీ అర్హత మేరకు రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఓఎఫ్ఆర్ భూముల రైతులకు, సూక్ష్మసేద్య పరిశ్రమలకు, మహిళా సాధికారత ఉపాధికి, విద్యారుణాలు, గృహ రుణాలు, చేనేత రుణాలు, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన తదితర ప్రాధాన్యత రంగాలకు లక్ష్యం మేరకు రుణాలను పెంచాలని కలెక్టర్ బ్యాంకర్లను సూచించారు. ప్రభుత్వం ఎంఎస్ఎంఈ పరిశ్రమల యూనిట్ల స్థాపనకు పెద్ద ఎత్తున ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో అర్హులైన యూనిట్ల లబ్ధిదారులందరికీ రుణాలు మంజూరు చేయాలన్నారు.

ఎల్లా వత్తులలో అగ్నిప్రమాదం

- రెండు పశువులు సజీవ దహనం
- రెండు పశువులకు తీవ్ర గాయాలు
- మరో 5 పశువులకు స్వల్ప గాయాలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని ఎల్లా వత్తుల గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు సంభవించిన అగ్నిప్రమాదంలో ఆవు,గేద మృతి చెందగా,గేద,ఎద్దు,తీవ్రంగా గాయపడగా మరో 5పశువులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సహదేవుడు, నడిపి నరసింహుడు అనే రైతులకు చెందిన ఆవులు, ఎద్దులు, గేదెలలను పశువుల పాకలో కట్టివేసి ఉంచారన్నారు. తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించి పశువులు కట్టివేసి ఉంచిన గుడిసెకు వ్యాపించి గుడిసె పూర్తిగా దగ్ధమైందన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు రైతులకు దాదాపు రూ.6 లక్షల దాకా నష్టం జరిగి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎర్రగుడి దీన్నే పశువైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్,సర్పంచి చంద్రమోహన్,జీవోట దురా ప్రసాద్‌లు హుటాహుటిన అక్కడికి వెళ్లి పరిశీలించారు. తీవ్రంగా గాయపడిన పశువులకు వైద్య సేవలు అందించారు. జరిగిన ప్రమాదం గురించి చనిపోయిన పశువులకు సంబంధించిన నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.

అభివృద్ధికి నోచుకోని గిరిజన ప్రాంతాలు : సీపీఐ

విశాలాంధ్ర - మహానంది : మహానంది మండలం అబ్బిపురం గ్రామ గిరిజన కాలనీ శాఖలో సీపీఐ పతాకావిష్కరణ సీపీఐ మండల కార్యదర్శి ఆర్.సామేలు ఆవిష్కరణ చేయగా సీపీఐ శాఖ కార్యదర్శి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు వెంకటేష్‌లను సీపీఐ మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు, మహేశ్వరమ్మ, శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం గ్రామంలోని గిరిజన కాలనీలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, అబ్బిపురం గ్రామ సర్పంచ్ శ్రీలక్ష్మి, టీడీపీ మహానంది మండల అధ్యక్షుడు ఉల్లి మధు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు హరినాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సీపీఐ పేదల సమస్యలపై అలుగుపెరుగని పోరాటం నిర్వహించి ప్రజలకు లక్షలాది ఎకరాలు భూపోరాటాల ద్వారా భూములను ఇప్పించిన ఘనత దక్కుతుందని అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో శ్రీనగరం,అల్లినగరం పుట్టుపల్లె, అయ్యన్న అరుగు,బుక్కాపురం,అబ్బిపురం, గ్రామాలలో ప్రభుత్వ భూములను ఇళ్ల స్థలాలకు ఇప్పించి గ్రామాలను ఏర్పాటుచేసిన ఘనత సిపిఐ పార్టీకి దక్కుతుందని. అబ్బిపురం గ్రామ గిరిజన కాలనీ ఏర్పడి దశాబ్దాలు కావస్తున్న ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పటికైనా శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అబ్బీపురం గ్రామములో పర్యటించి గిరిజన స్థితిగతులను ఇబ్బందులను గుర్తించి గమనించాలని వారికి కనీసం మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు కేటాయించేందుకు కృషి చేయాలని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలిచిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు లక్ష్మీదేవి, గ్రామానికి చెందిన గిరిజనకుటుంబాలు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డు కాకూడదు

విశాలాంధ్ర - వెలుగోడు : ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టు నీడలో అనే గేయం సాక్షిగా , దేశ, విదేశాల నుండి వెలుగోడు మిత్ర బృందం. విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేసారు. వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు శనివారం అపూర్వంగా కలుసుకున్నారు. సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయులచే జ్యోతి ప్రజ్వలన చేయించారు. అనంతరం వెలుగోడు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా,నాన్ టీచింగ్ స్టాఫ్‌గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన వారికి, అదేవిధంగా పాఠశాలలో చదువుకొని మృతి చెందిన వారందరి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బయ్య, రంగారెడ్డి, సత్యనారాయణ, ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు. మక్బుల్ భాష,ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి,శివకుమార్, ఈశ్వరయ్య మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పాఠాలు చెప్పిన గురువులను, చదువుకున్న పాఠశాలను, పుట్టిన ఊరుని ఎప్పటికీ మరువరాదు అన్నారు. విద్యకు పేదరికం అడ్డు కాకూడదు అన్నారు. అనంతరం పాఠాలు నేర్పిన గురువులను దృశ్యాలువలు, పూలమాలలు మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. తదుపరి మిత్ర బృందానికి మెమొంటోలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు జయరామిరెడ్డి, సుల్తాన్ మొహిద్దిన్, శ్రీనివాసులు, శ్రీరాములు, నారాయణలతోపాటు ఆర్గనైజర్లు గోవర్ధన్ రెడ్డి ,హేమంత్ కుమార్, జాకీర్, మదన్,రవి నాయక్, చాంద్, బాషా, సుమిత్ర ,గుల్జార్ భాను, ఎల్లా శేషయ్య, సుధాకర్, రాజశేఖర్, వెంకటేష్, చిన్న, సంగీత ,స్వరూప మిత్రబృందం పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

మహిళల్లో దాగి ఉన్న కళ్ళను వెతికి తీయటానికి ఈ ముగ్గుల పోటీలు బీసీ.ఇంద్రారెడ్డి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పట్టణంలో పాండురంగ వితలేశ్వర స్వామి ఆవరణంలో శనివారం ఘనంగా ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోడ్లు భవనాల పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆర్యవైశ్య సంఘ రాజకీయ అభిలాష్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గడ్డం నాగేశ్వర్ రెడ్డి బీసీ ఇంద్రారెడ్డికి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం బీసీ ఇంద్రారెడ్డి ముగ్గులను పరిశీలించారు.ఈ ముగ్గుల పోటీలో 84 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ ముగ్గుల పోటీలో ముగ్గురు మహిళలు విజేతగా నిలిచారు.మొదటి బహుమతి మధు హర్షిని వాషింగ్ మిషన్, రెండవ బహుమతి మహాలక్ష్మి కుట్టు మిషన్, మూడో బహుమతి సుకన్య ఎయిర్ కూలర్ ఈ ముగ్గురికి మహిళలకు బీసీ ఇందిరమ్మ చేతుల మీదగా బహుమతులు అందుకున్నారు. అనంతరం బీసీ ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కోవెలకుంట్ల త్వరలో ప్లాస్టిక్ నిషేధం కార్యక్రమం చేపడతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి కాట్రేడి మల్లికార్జున్ రెడ్డి, గడ్డం అమర్నాథ్ రెడ్డి,మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి విధానం మార్చాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి కొత్త విధానంతో చాలా ఆలస్యం అవుతుందని పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారని ఓపి విధానాన్ని మార్పు చేయాలని నంద్యాల జిల్లా గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షుడు కాలింగ రాముడు ప్రభుత్వాన్ని కోరారు. హాస్పిటల్స్ సూపరిడెంట్ డాక్టర్ సుజాత హాస్పిటల్స్ సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. హాస్పిటల్లో అడ్మిట్ అయిన పేషెంట్‌కు పేషెంట్ తాలూకు ఒకరికి భోజనం సౌకర్యం కల్పించాలని కోరారు.

వైసీపీ యువజన విభాగం అధ్యక్షునిగా నందకిషోర్ రెడ్డి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రమైన కొలిమిగుండ్లకు చెందిన యువనేత పేరం నందకిషోర్ రెడ్డిని వైసీపీ బనగానపల్లి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షునిగా అధిష్టానం నియమించింది. యువజన అధ్యక్షునిగా నియామకానికి కృషిచేసిన బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి పేరం నందకిషోర్ రెడ్డి తన అనుచరులతో కలిసి శనివారం కాటసాని స్వగృహానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సహాయ సహకారాలతో బనగానపల్లి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీలోకి యువత వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. వీరి వెంట యువ నాయకులు నాని, హనుమంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చాగలమర్రి వాసికి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర -చాగలమర్రి : పట్టణానికి చెందిన చిన్నదుర్గన్న అలియాస్ జైపాల్‌కు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగంలో పరిశోధనలు చేసినందుకు పీహెచ్డి ప్రధానం చేశారు. చాగలమర్రికి చెందిన జైపాల్ కడప జిల్లా దువ్వూరు కళాశాలలో ప్రదానాచార్యులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇతను కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగంలో అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏసీఆర్ దివాకర్రెడ్డి పర్యవేక్షకులుగా, విశ్రాంత ఆచార్యులు డాక్టర్ బి.ఆనందనాయుడు సహ పర్యవేక్షకులుగా వ్యవహరించగా భారతదేశం పాకిస్థాన్ సంబంధాలు ద్వైపాక్షిక శాంతి ప్రక్రియలో ఒక అధ్యయనం అన్న అంశంపై పరిశోధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను విభాగం ఆచార్యులు, పరిశోధకులు అభినందించి, డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి పట్టణంలోని పీఆర్టీయూ కార్యాలయంలో పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ముస్లిం మైనారిటీ మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని స్థానిక మసీదు నందు ప్రభుత్వ ఖాజీ ఖాదర్ వలీ అధ్యక్షతన ముస్లింలు మండల కమిటీ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షునిగా బాయికాటి హుస్సేన్ పీరా (తుమ్మల పెంట), గౌరవ అధ్యక్షులుగా హాజీ వలి (చింతలాయపల్లి),ఉపాధ్యక్షుడిగా షేక్ హుస్సేన్ వలి (చింతలాయిపల్లి),సెక్రటరీగా పాణ్యం సలీమ్ భాష (హనుమంతు గుండం) జాయింట్ సెక్రటరీగా షేక్‌మాబు సుభాన్ వలి (బందార్లపల్లి), ట్రెజరర్‌గా హుస్సేన్ భాష (కొలిమిగుండ్ల), ముఖ్య సలహాదారులుగా జాకీర్ హుస్సేన్ (బందర్ల పల్లి)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంక్షేమ అభివృద్ధికి మండల కమిటీ పాటుపడుతుందని తెలిపారు.

పోరాట యోధుడు వడ్డే ఓబన్న

విశాలాంధ్ర - అవుకు : వడ్డే ఓబన్న స్వాతంత్ర పోరాట యోధుడు అని వడ్డే పుల్లయ్య అన్నారు. మండలంలోని రామాపురం గ్రామంలో పోరాటయోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను వడ్డెర సంఘం నాయకుడు వడ్డే పుల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరము కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సోదరులు నాగరాజు,రామ్మోహన్,విశ్వం,సురేష్,శ్రీను,సురేంద్ర,రంగస్వామి,మల్లీ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర ముద్దుబిడ్డ ఓబన్న..

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : భారతదేశ తొలి స్వాతంత్ర సమరయోధులలో ఒకరైన సేనాపతి వడ్డెర ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకను వడ్డెర సంఘం నాయకులు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వడ్డెర సంఘం కార్యాలయం నందు ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వారు నివాళి అర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు వెంకటయ్య, వెంకటస్వామి, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, ఆంజనేయులు, శ్రీరాములు,మహేష్, శ్రీనివాసులు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న

విశాలాంధ్ర - బేతంచెర్ల : మండల కేంద్రమైన బేతంచెర్ల పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఘనంగా ఈఓఆర్డి మల్లికార్జున, ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి మాట్లాడుతూ తెల్ల దొరల భరతం పట్టిన వీరుడు వడ్డే ఓబన్న అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో హెచ్ .కొటాల సర్పంచ్ వెంకటేశ్వర్లు, డి.మురళీకృష్ణ,బండ రాముడు,లాలప్ప , నాగేష్, గురుమూర్తి, పెద్దరాజు, ఆయా శాఖల అధికారులు, అధిక సంఖ్యలో వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: మండలంలోని తరిగోపుల గ్రామంలో వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం తరిగొప్పుల గ్రామంలోని సచివాలయం ప్రక్కన ఉన్న వడ్డే ఓబన్న విగ్రహానికి వడ్డెర సంఘం నాయకులు పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతితులుగ మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు మందడి నారాయణరెడ్డి, క్లస్టర్ కోఆర్డినేటర్ గిరీశ్వర్ రెడ్డి, టిడిపి యువ నాయకులు మద్దికుంట మహేశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి లు హాజరై వడ్డే ఓబన్నకు ఘనంగా నివాళులు అర్పించారు.

యువతలో చైతన్యం రావాలి..

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : అఖిల భారత వడ్డే ఓబన్నా సేవ సమితి ఆత్మకూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వడ్డేర కులస్తులు కలిసి వడ్డే ఓబన్న జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గుంజ నాగరాజు, చంద్రగిరి మల్లికార్జున మాట్లాడుతూ ఆయన పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ స్ఫూర్తిగా యువతలో చైతన్యం రావాలని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సంపంగి ఆంజనేయులు, సంపంగి వెంకటేశ్వర్లు,సంపంగి కృష్ణ, సంపంగి దరగయ్య, వల్లేపు మల్లికార్జున,చంద్రగిరి దుర్గరాజు,గుంజ పెద్ద రాజు, దేరంగుల శివ, వల్లెపు హరి కృష్ణ, దేరంగుల సుబ్బరాజు, కరివెన మద్దిలేటి,గుంజ వెంకటేశ్వర్లు, గుంజ నాగేశ్వరావు, సంపంగి వెంకట రమణ,రాధ, దాసమ్మ, శోభ,బాలమ్మలు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - వైద్యశాల, కర్నూలు : సంక్రాంతి పండగల పురస్కరించుకొని ఏపీ మహిళా సమాఖ్య, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని బంగారు పేటలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమలు పంపిణీ చేశారు. ఈ పోటీలకు న్యాయం నిర్ణేతలుగా గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి పొందిన గౌతమి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానోత్సవం కార్యక్రమానికి ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి భారతి అధ్యక్షత వహించారు. డాక్టర్ శంకర్ శర్మతోపాటు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథంలు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం, నగర కార్యదర్శి రామకృష్ణా రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, మహిళా సమాఖ్య నాయకులు పావని, విజయమ్మ, శైలజ, సులోచనమ్మ, మునెమ్మ, ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ సంక్రాంతి పండగ అంటేనే సంప్రదాయాలు ముగ్గులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులతో, నూతన పంటలు ఇంటికి వచ్చిన సందర్భంగా నిర్వహిస్తారన్నారు. ప్రస్తుత కాలంలో సాంప్రదాయాల కనుమరుగుతున్న తరుణంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందించ తగ్గ విషయమని ఆయన కొనియాడారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌లకై ఉద్యమాలు : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించి, నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యు.కారుమంచి, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు సంబంధించిన పోస్టర్లను సీఆర్ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కారుమంచి, శ్రీనివాసులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే, ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, ఆయిల్ గ్యాస్ కంపెనీలు ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యమైన నేపథ్యంలో ప్రైవేట్ రంగ సంస్థలు పెరుగుతున్నాయని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించడం ద్వారా వెనుకబడిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉద్యోగాల భర్తీలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అమలు చేసి ఉంటే ఇప్పటికే 22 కోట్ల ఉద్యోగాలు భర్తీ కావాలని, లక్షల్లో ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగం పెంచడంలో మోడీ ప్రభుత్వం రికార్డు సాధిస్తుందని తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేసి, అక్కడ భర్తీ చేసే ఉద్యోగాల్లో 26 జిల్లాల నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు ఫ్రీ జోన్ కావడం ద్వారా అప్పటికి అన్ని జిల్లాల నిరుద్యోగులకు అవకాశం కల్పించారన్నారు. కోట్లాది రూపాయలు రాష్ట్ర రాజధాని అభివృద్ధి చెందుతున్న సందర్భంగా అమరావతి ఫ్రీ జోన్ కావడంతో అందరికీ ఉద్యోగం ఉపాధి చర్యలు తీసుకోవాలని కోరారు. నిరుద్యోగ సమస్యలపై చర్చించేందుకు ఫిబ్రవరి 6 నుండి 9 వరకు శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు చర్చ వేదిక కానున్న ఈ మహాసభలలో అధిక సంఖ్యలో యువతీ, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్, నగర కార్యదర్శి బీసన్న, నగర నాయకులు కృష్ణ, చంటి, బాబయ్య, రాజశేఖర్ కళాకర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

14న ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-గూడూరు: సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 14న కోట్ల టీం ఆధ్వరంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి ఎం.చరణ్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని రాముల వారి దేవాలయం ఆవరణ ముందు నిర్వహించే గ్రామీణ ముగ్గుల పోటీలకు మహిళలు పాల్గొని బహుమతులను గెలుపొందాలని సూచించారు. మాజీ కేడీసీసీ డైరెక్టర్ నాగార్జున రెడ్డి, ఎం.చరణ్ కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చెట్టుకింది సురేష్ గెలుపొందిన మహిళలకు నగదు అందజేస్తారని, పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి టీడీపీ నేతలు సంఘాల మధు, చెట్టు కింద నారాయణ ప్రత్యేకంగా నగదును అందజేస్తున్నట్లు తెలిపారు.

ఆహార నాణ్యతపై కమిషనర్ ఆరా..

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: అన్న క్యాంటీన్‌లో ప్రజలకు అందిస్తున్న ఆహార నాణ్యతను నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అడిగి తెలుసుకు న్నారు. శనివారం కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందిం చాలని, క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ నిర్వాహకులకు సూచించారు. పేద ప్రజలకు ప్రభుత్వం రూ.5లకు నాణ్యమైన భోజనం అందిస్తుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

గ్రామ సర్పంచ్ మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-క్రిష్ణగిరి. టీడీపీకి చెందిన కంబాలపాడు గ్రామ సర్పంచ్ అనారోగ్యంతో మారెమ్మ మృతి చెందిందని, పార్టీకి తీరని లోటని మాజీ జెడ్పీటీసీ కేఈ జయన్న అన్నారు. విషయం తెలుసుకున్న కేఈ జయన్న, టీడీపీ కార్యకర్తలు వెళ్లి మృతదేహానికి పూలమాల వుంచి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులుకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ మారమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్య పరిస్థితితో బాధపడుతూ కోల్కోలేక శనివారం మృతి చెందిందని తెలిపారు. టీడీపీకి ఆమె ఎనలేని సేవ చేశారని ఆయన కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే సొంత గ్రామమైన కంబాలపాడు గ్రామ సర్పంచ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు కంబాలపాడు గ్రామ సర్పంచ్ మారెమ్మ మృతికి సంతాపం తెలిపారు.

సీఎంను కలిసిన సీబీఎన్ ఆర్మీ మండలాధ్యక్షుడు



విశాలాంధ్రు- హొళగుంద: సీబీఎన్ ఆర్మీ హొళగుంద మండల అద్యక్షుడు ముల్లా మోయిన్, ఎండీహళ్లి సర్పంచ్ జీకే సుధాకర్‌లు మంగళగిరి టీడీపీ కార్యాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిశారు. మండలంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ అహ్మద్, ముస్తాక్ అహ్మద్ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హొళగుంద - ధనాపురం రోడ్డు సమస్యను వివరించారు. రోడ్డు సమస్యలతోపాటు మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ముస్లిం మైనార్టీల ఈదా, స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

విశాలాంధ్ర - కౌతాళం రూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ మాధవరం రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం మండలంలోని రాజనగర్ క్యాంపులో గోకులం షెడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువకులకు స్వయం ఉపాధి కల్పనే ధ్యేయంగా గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకానికి ప్రోత్సాహం అందిస్తుందన్నారు. గొర్రెల పెంపకం ద్వారా చాలా మంది యువకులు నిరుద్యోగ సమస్య నుంచి స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఉల్లిగయ్య, తుంగభద్ర ప్రాజెక్టు చైర్మన్ టిప్పు సుల్తాన్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడి వప్పగౌడ్, జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు సీనియర్ నాయకులు ముత్తు రెడ్డి, కుంభలూరు క్యాంప్ చిన్న, జనసేన మండలాధ్యక్షులు రామాంజనేయులు, ఎంపీడీవో సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: మండలంలోని కటారుకొండ గ్రామంలో పాము కాటుకు గురై బోయ లక్ష్మన్న (62) మరణించిన సంఘటన స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బోయ లక్ష్మన్న తనకున్న పొలంలో కంది పంటను సాగు చేసుకున్నారు. శుక్రవారం సాయంకాలం 4 గంటల సమయంలో గ్రామ సమీపంలో ఉన్న కంది పంట పొలంలోకి కొండముచ్చు కోతులు వచ్చి కంది పంటను పాడు చేస్తాయని కాపలకు వెళ్లారు. తిరిగి ఇంటికి వస్తుండగా తిమ్మమ్మ వంక దగ్గర రాత్రి 7 గంటలకు ఎడమ కాలు మేడ మీద పాముకాటుకు గురయ్యారు. విషయం తెలుసుకున్న బంధువులు హుటహుటిన డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారన్నారు. చికిత్స పొందుతూ శనివారం కోలుకోలేక మృతి చెందినట్లు వారు తెలిపారు. కుమారుడు బోయ నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వారు తెలిపారు.

ముగిసిన జూనియర్ నేషనల్ రోల్ బాల్ గేమ్స్

విశాలాంధ్ర -కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక రిడ్జ్ పాంశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న జూనియర్ నేషనల్ రోలింగ్ పోటీలు నేడు ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ దేశములోని 20 రాష్ట్రాల నుండి విద్యార్థులు కర్నూలు నగరానికి విచ్చేసి రిడ్జ్ పాఠశాలలో జాతీయస్థాయి క్రీడలు ఆడటం అఎంతో సంతోషకరమన్నారు. క్రీడలతో పాటు చదువులోనూ గొప్పగా రాణించాలని, చదువుకు ఈ క్రీడానుభవమును స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో గొప్పగా స్థిరపడగలరని ఆకాంక్షించారు. పాఠశాల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య మాట్లాడుతూ క్రీడల వల్ల మంచి సహృదయత పెరుగుతుందన్నారు. రవీంద్ర విద్యాసంస్థలచైర్మన్ జీవీఎం మోహన్ కుమార్, పాఠశాల సీఈవో జి.గోపీనాథ్, రవీంద్ర గ్లోబల్ స్కూల్ సీఈవో జి.వంశీధర్ రోల్ బాల్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, రోల్ బాల్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఉప ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

విశాలాంధ్ర-ఓర్వకల్లు: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు విమానా శ్రయంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ బిందు మాధవ్, ఎంపీ బస్తిపాడు నాగరాజు, ఎమ్మెల్యేలు బొగ్గుల దస్తగిరి, బీవీ జయనాగేశ్వరరెడ్డిలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు పూల బొకెలు ఇచ్చిన స్వాగతించారు. అనంతరం ఆయన హెలిక్యాప్టర్‌లో గ్రీన్‌కో ప్రాజెక్టు పరిశీలనకు బయలు దేరివెళ్ళారు. ఆయనతోపాటు కర్నూలు,నంద్యాలజిల్లా కలెక్టర్‌లు గ్రీన్‌కో యాజమాన్యం పోయారు.

సంక్రాంతి సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-ఆస్పరి: మండల కేంద్రం ఆస్పరిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆస్పరి యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 13,14,15వ తేదీల్లో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు రామకృష్ణ, మహేష్, నరసింహ, అరవింద్, నరసప్పలు తెలిపారు. శనివారం స్థానిక గాంధీ పార్క్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కబడ్డీ పోటీల్లో పాల్గొనే జట్లు రూ.500 ప్రవేశ రుసుం చెల్లించి, జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని సూచిం చారు. గెలిచిన జట్లకు మొదటి బహుమతి రూ.20,116, రెండో బహుమతి రూ.10,116, మూడో బహుమతి రూ.5,116 అందజేయ నున్నట్లు తెలిపారు. పేర్లు నమోదు చేసుకోవడానికి చివరి తేదీ ఈనెల 13 అని తెలిపారు. 9010788451, 9912951780, 7702057770 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఆర్గనైజర్లు విజయ్,హేమంత్, వీరేష్, అక్బర్, రాజు, రవి, బాలముని, పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు విద్యగా కరాటే సాధన చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రతి రోజు కరాటే చేయడం ద్వారా ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందని విద్యావేత్త డాక్టర్ హరికిషన్ అన్నారు. శనివారం నగర శివారు ప్రాంతంలోని మారుతీ నగర్ ఆదర్శ విద్యా మందిర్ హై స్కూల్ నందు ఏబీ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ను కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్‌శెట్టి తో కలిసి డాక్టర్ హరికిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం చిన్నారులు కెరాటే సాధన చేయడం ద్వారా మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఆత్మ రక్షణకు కరాటే అవసరం అని అన్నారు.అనంతరం మారుతీ నగర్ 19 వార్డ్ ఇంచార్జి రమేష్ యాదవ్, శ్రీనివాసులు రెడ్డిలు పాల్గొని క్రీడాకారులకు వివిధ బెల్ట్స్, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రిగ్ ఫైట్ సెక్రటరీ అబ్దుల్లా,కరాటే శిక్షకులు ఫయాజ్, ఖాజా, షారకు, చంద్ర పాల్గొన్నారు. బ్లాక్ బెల్ట్ సాధించిన జె.మహమ్మద్ గౌస్, చైత్ర, చైతన్య లక్ష్మి, విద్యారులను అతిథులు ప్రతేకంగా అభిన్నదించారు.

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తి మరువలేనిది : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తి మరువలేనిదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. శనివారం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను జనవరి 11న అన్ని జిల్లా కేంద్రాల్లో ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వడ్డే ఓబన్న నంద్యాల జిల్లాలోని సంజామల మండలం నొస్సం గ్రామానికి చెందిన వడ్డే సుబ్బయ్య, సుబ్బమ్మ దంపతులకు 1807 జనవరి 11న జన్మించారన్నారు. శిస్తుల వసూలు విషయంలో బ్రిటీష్ ఈస్టు ఇండియా కంపెనీ అధికారులకు, రేనాటి పాలెగాళ్లకు మధ్య ప్రారంభమైన ఘర్షణల సందర్భంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటంలో వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడిగా పనిచేశారని కలెక్టర్ తెలిపారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తో కలిసి వడ్డే ఓబన్న వీరోచితంగా పోరాడారన్నారు. సమాజ హితం కోసం వడ్డే ఓబన్న చేసిన సేవలు మరువలేనివని, వారి పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. డీఆర్వో సి.వెంకట నారాయణమ్మ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, వడ్డే కులమునకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

పేదలకు అండ ఎర్ర జెండా : పి.రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర -కర్నూలు : పేదలకు ఎర్ర జెండా ఎల్లప్పుడు అండగా ఉంటుందని సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం నగరంలోని కార్రల్ మార్క్స్ నగర్ ఏరియాలో నగర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ డి.నల్లన్న అధ్యక్షతన జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందన్నారు. ఆంగ్లేల చేతుల్లో కుట్ర కేసులను నిషేధాలను ఎదుర్కొని నిలబడి దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని నినదించిన పార్టీ సీపీఐ అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో దేశంలోనే ప్రజలు ఎదుర్కొన్న సమస్యలపై నాటి బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని అనేక కేసులను ఎదుర్కొని నిలబడిన పార్టీ సీపీఐ అన్నారు. నాటి నుండి నేటిదాకా ఈ దేశంలోని పేద మధ్య తరగతి ప్రజల సమస్యలే అజెండాగా పనిచేస్తూ 100 సంవత్సరాలకి అడుగుపెడుతున్న సందర్భంగా సిపిఐ శత వార్షికోత్సవాలను సంవత్సరం పాటు కొనసాగించాలని, ఈ రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొన్న ఎదుర్కొనే సమస్యలను సీపీఐ అజెండాగా పనిచేస్తుందని కూడు, గూడు, గుడ్డ అందరికీ అందాలని, దున్నేవాడికే భూమి అన్న నినాదంతో దేశంలో పోరాటాలు నిర్వహించింది సీపీఐ అని అన్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఐ నగర నాయకులు రంగన్న మద్దమ్మ రవి శివుడు ధరన్న, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని కాపాడడంలో ఎన్డీఏ ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: అప్పుల్లో కూరుకుపోయిన వ్యవసాయ రంగాన్ని గట్టు ఎక్కించి కాపాడుకోవాల్సిన ఎన్డీఏ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో విఫలం చెందాయని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య ప్రభుత్వాలను విమర్శించారు. శనివారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గ సమితి సమావేశం హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బీజేపీ, టీడీపీ పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అలసత్వం వహిస్తున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. వ్యవసాయ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని నమ్మబలికి గద్దెక్కిన బిజెపి ప్రభుత్వం ఇచ్చిన మాటను మడతపెట్టి రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి వ్యవసాయ రంగాన్ని కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ తరహాలోనే, రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కేవలం గ్రాఫిక్స్ సొల్లు బొల్లి కబుర్లు చెప్పడం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. నియోజకవర్గ అధ్యక్షులుగా చిన్న పెండెకల్ హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా బసాపురం గోపాల్‌తో పాటు మరో ఎనిమిది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎల్లప్ప, అంజిత్ గౌడ్, ఈరన్న గౌడ్, తమ్మారెడ్డి, భీమన్న పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని బిల్లేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరువేసుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు శేఖర్ (హిందీ), రవికిరణ్, విజయ భాస్కర్, సోమలింగం, సోమశేకర్, రంగవలి, రాజ్యలక్ష్మి, నాగన్న లను పూర్వ విద్యార్థులు బడేసాబ్, లింగన్న, వీరేష్, బాష, చక్రవర్తి, రవి కుమార్, రమాదేవి, జయంతి, భారతి, సరస్వతి, రాజేశ్వరి శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయుల ఆశీర్వాదాలను తీసుకున్నారు. కలయికకు గుర్తుగా మెమెంటోళ్లను అందజేశారు.

రైతులకు సంపదను సృష్టించేందుకే మినీ గోకులాలు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రైతులకు సంపదను సృష్టించేందుకే మినీ గోకులం షెడ్లని, మినీ గోకులం షెడ్డు ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని శ్రీరాం నగర్, గుడికల్ గ్రామంలోని మినీ గోకులం షెడ్డు నిర్మాణం పూర్తి చేసిన వాటిని ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంపదను సృష్టిస్తానని చెప్పిన సీఎం. చంద్రబాబు నాయుడు ఐదు ఎకరాలలోపు ఉన్న ప్రతి రైతుకు మినీ గోకులం షెడ్లని ఏర్పాటు చేసి ప్రారంభోత్సవం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బంగారమ్మ, ఈఓ ఆర్డీ, వెటర్నరీ డీడీ, ఏడీఏ, ఏపీఓ, క్లస్టర్ టీఏలు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి దేవదానం, టీడీపీ మండల టీఎన్‌టీయూసీ నాయకులు అయ్యన్న, గ్రామ టీడీపీ నాయకులు మిల్లార్ ఎలకన్న, పేట ఆంజనేయ్య, పైయింటి నల్లయ్య, కూలూరు మాదన్న, కౌలుట్ల, ఉరుకుందు, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గూడూరు: మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద నిర్మాణాలు చేపట్టిన గోకులం పశువుల షెడ్లను ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రారంభించారు. శనివారం మండలంలోని కె.నాగలాపురంలో పర్యటించిన ఎమ్మెల్యే పూర్తయిన గోకులం షెడ్లు, సీసీ రోడ్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలనలో గ్రామాల అభివృద్ధి జరగలేదని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సీసీ రోడ్లతోపాటు పలు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. గ్రామ సర్పంచ్ నయోమి, మండల కన్వీనర్ జె.సురేష్, మాజీ ఎంపీటీసీ పెంచికలపాడు కృష్ణ, ఎంపీడీవో శివ నాగ ప్రసాద్, సౌందర్య, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

గోనెగండ్లలో.. మినీ గోకులం షెడ్‌ను ఎంపీడీవో మణి మంజరి, ఈవోపీఆర్డీ అనంతసేన, ఏపీఎం అన్వర్, టీడీపీ ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, మండల కన్వీనర్ వజీర్ సాహెబ్, ప్రారంభించారు.

ఆస్పరిలో.. పాడి రైతుల కోసం కూటమి ప్రభుత్వం బాసటగా నిలిచిందని ఆలూరు టీడీపీ ఇంచార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. మండలంలోని అట్టేకల్లు గ్రామంలో ఈశ్వరమ్మ నిర్మించుకున్న మినీ గోకులం షెడ్‌ను రిబ్బన్ చేసి వీరభద్ర గౌడ్ ప్రారంభించారు.

ఓర్వకల్లు.. హుస్సేనాపురం గ్రామంలో సి.మహేంద్ర నిర్మించుకున్న గోకులం షెడ్డును డ్వామా పీడీ పి.వెంకట రమణయ్య, పశుసంవర్ధక శాఖ జేడీ జి.శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సి.గోవర్ధనమ్మలు ప్రారంభించారు.

తుగ్గలి ఎర్రగుడి, మిద్ది తాండ, జొన్నగిరి తండా, గిరిగెట్ల, అమీనాబాద్, చిన్నంపల్లి గ్రామాలలో మినీ గోకులం షెడ్లను సంబంధిత అధికారులతో పాటు తుగ్గలి నాగేంద్ర, నాయకులు ప్రారంభించారు.

పెద్ద కడబూరు.. మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డిలు నాగలాపురంలో గోకుల షెడ్డును ప్రారంభించారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

విశాలాంధ్ర- వెల్దుర్తి: 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారు. అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహ రెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారు వడ్డే ఓబన్న. ఆనాటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ ఆవరణం ప్రాంతంలో మండల అధ్యక్షుడు వడ్డే మహేష్ బాబు ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఎల్ఈ జ్ఞానేశ్వర్, వడ్డే మారన్న గౌడ్, ఎల్.బండయాగంటి, నర్సాపురం వెంకటేశ్వర్లు, గౌండసూరి, మండలవడ్డెర సంఘం నాయకులు వడ్డే అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా అనౌన్స్ చేయడం సంతోషకరమని, రాష్ట్ర సచివాలయాల కలెక్టరేట్లలో, జయంతి నిర్వహించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి వడ్డెర సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారు. ఓబన్న సంచార జాతి వడ్డెరకులానికి చెందిన వారన్నారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో, రేనాటి పాలేగాళ్లకు కుంఫనీకి, తవర్జీ విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయన్నారు. ఆ పోరాటాల్లో ముఖ్యమైనది, నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధపోరన్నారు. ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డేఓబన్న పోషించిన వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం దురదృష్టకర మన్నారు. నరసింహారెడ్డికి ముఖ్య అనుచరుడిగా, తన నాయకుడిని, అతని కుటుంబాన్నితన, ముఖ్య పాత్ర పోషించిన వడ్డేఓబన్న వీరత్వాన్ని తక్కువ చేయెుద్దన్నారు. వడ్డెర సంఘం నాయకులు గోవింద్, మల్లికార్జున, అయ్యన్న ఎలనాగి, హొటల్ సురేష్, రాము, బాచి, చైతన్య, లింగాలవల్లె రాజు, నర్సాపురం పెద్ద కృష్ణ, వినోద్, గోవర్ధనగిరి బ్యాండు మద్దిలేటి, గుంటుపల్లి వెంకటేశ్వర్లు, వడ్డే శివ కుమార్, చిన్న రంగడు, మధు, భరత్, సుభాష్, శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 12, జనవరి 2025

సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - వైద్యశాల, కర్నూలు : సంక్రాంతి పండగల పురస్కరించుకొని ఏపీ మహిళా సమాఖ్య, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని బంగారు పేటలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమలు పంపిణీ చేశారు. ఈ పోటీలకు న్యాయం నిర్ణేతలుగా గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి పొందిన గౌతమి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానోత్సవం కార్యక్రమానికి ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి భారతి అధ్యక్షత వహించారు. డాక్టర్ శంకర్ శర్మతోపాటు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథంలు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం, నగర కార్యదర్శి రామకృష్ణా రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, మహిళా సమాఖ్య నాయకులు పావని, విజయమ్మ, శైలజ, సులోచనమ్మ, మునెమ్మ, ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ సంక్రాంతి పండగ అంటేనే సంప్రదాయాలు ముగ్గులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులతో, నూతన పంటలు ఇంటికి వచ్చిన సందర్భంగా నిర్వహిస్తారన్నారు. ప్రస్తుత కాలంలో సాంప్రదాయాల కనుమరుగుతున్న తరుణంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందించ తగ్గ విషయమని ఆయన కొనియాడారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - కోడుమూరు: అబ్బాయిలతో సమానం, మేము సైతం అంటూ నాటి విద్యార్థినీలైన అమ్మాయిలు.. నేటి మెట్టినింటి మహిళామణులు అయిన అతివలందరూ కలిసి జరుపుకున్న పూర్వ విద్యార్థినీల ఆత్మీయ సమ్మేళనం ఎంతో వేడుకగా జరిగింది. 1994-95వ సంవత్సరం ఒకేచోట చదువుకున్న వారందరూ 30ఏళ్ల ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అట్టహాసంగా జరుపుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికకు కోడుమూరు పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల వేదికైంది. 1994-95వ సంవత్సరం మొదటి ఏడాది కోడుమూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్న ఆనాటి పూర్వ విద్యార్థినీలు శనివారం అదే పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం నిర్వాహకులు, పూర్వ విద్యార్థులు సుభాషిణి, సుశీల, విజయలక్ష్మి, అరుణ తదితరుల ఆధ్వర్యంలో ముందుగా పూర్వ విద్యార్థినీలందరూ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు నాగరాజకుమారి, ఆనాటి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కనకమ్మ, అనసూయమ్మ, రాఘవరెడ్డి, సుంకయ్య, శేషగిరిరాజు తదితరులకు ప్రధాన రహదారిలోని గేటు వద్ద నుంచి దారి పొడవున సభావేదిక వద్దకు పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం అనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆనాడు తమతో కలిసి చదువుకొన్న నలుగురు దివంగత విద్యార్థినిలకు సంతాప సూచకంగా మౌనం పాటించారు. పూర్వ విద్యార్థినీలు అందరూ వేదికపై నుంచి పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు అయినా ఉపాధ్యాయులందరూ మాట్లాడుతూ అలాంటి విద్యార్థులు నేటి మహిళలైన వీరంతా ఇలా 30 ఏళ్ల తర్వాత కలుసుకొని మమ్మల్ని సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినీలు ఆకుల నాగజ్యోతి, ఎ.నాగవేణి, వసీమ, భాగ్యలక్ష్మి, భారతి, పి.నాగవేణి, మాధురి, ప్రభావతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఓబీసీ జిల్లా చైర్మన్‌గా డీవీ సాంబశివుడు

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు: జిల్లా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్‌గా డీవీ సాంబశివుడుని నియమించారు. రాష్ట్ర ఓబీసీ విభాగం చైర్మన్ సొంటి నాగరాజు, సాంబశివుడికి విజయవాడలో నియామక పత్రం అందజేశారు. సాంబశివుడు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఓబీసీ చైర్మన్‌గా నియమించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఓబీసీ విభాగాన్ని బలోపేతం చేసి, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు.

మండల అధ్యక్షులుగా అట్లా గోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-తుగ్గలి: మండలం పరిధిలోని పెండేకల్ గ్రామానికి చెందిన మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, మారెళ్ళ సింగల్ విండో మాజీ అధ్యక్షులు, వైసీపీ సీనియర్ నాయకులు అట్లా గోపాల్ రెడ్డికు వైసీపీ మండల అధ్యక్షులుగా నియమిస్తూ పార్టీ కేంద్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అట్లా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి మరింత బాధ్యతతో పని చేసి, రానున్న స్థానిక సంస్థ సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు.

మున్సిపాలిటీ వైసీపీ పట్టణ అధ్యక్షుడిగా నాగేశప్ప

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: మునిసిపాలిటీ వైసీపీ పట్టణ అధ్యక్షుడిగా నాగేశప్పను నియమితులైనట్లు పార్టీ కేంద్ర కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. నాగేశశప్ప మీడియా సమావేశంలో శనివారం మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుకకు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకంతో స్థానిక నాయకత్వం మరింత బలోపేతం అవ్వడంతో పాటు, ప్రజల సమస్యలను అధికార పార్టీకి ధైర్యంగా వినిపించడంలో వేగం పెరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మీసాల నీలకంఠ, పాల శ్రీనివాస్ రెడ్డి, గడిగే చంద్ర శేఖర్, సోమేశ్, పాముయ్య, నరసింహులు, లతారెడ్డి, కడిమెట్ల నాగార్జున రెడ్డి, గోకరమ్మ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

విశాలాంధ్ర - నందవరం : వడ్డే ఓబన్న జీవితం, స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగం, ధైర్యం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని వడ్డే శీను, భీమన్న, నాగరాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డే సంఘం నాయకులు అంజి లింగన్న నాగార్జున జమ్మన్న వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలు శనివారం వడ్డెర కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వడ్డే ఓబన్న చిత్రపటాన్ని మేళతాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. నంద్యాల జిల్లాలోని సంజామల మండలం నొస్సం గ్రామంలో 1807 జనవరి 11న వడ్డే సుబ్బయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించారన్నారు. శిస్తు వసూలు విషయంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులకు, రేనాటి పాలేగాళ్లకు మధ్య ఘర్షణల సందర్భంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన పోరాటంలో వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడిగా పనిచేశారని తెలిపారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి వడ్డే ఓబన్న వీరోచితంగా పోరాడారన్నారు. సమాజ హితం కోసం వడ్డే ఓబన్న చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ వేడుకలలో అధిక సంఖ్యలో వడ్డెర సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, డీఎస్పీ మహబూబ్ బాష, అధ్యాపకులు వడ్డే ఓబన్న చిత్ర పటానికి పూల మాల వేసి ఘనమైన నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ ప్రసన్న కుమార్, విజయశేఖర్, మల్లికార్జున, జబీన్ అక్తర్, గిరిజారాణి, లక్ష్మి, ఉల్గోజి రావు, నాన్ టీచింగ్ సిబ్బంది భాస్కర్, సత్యానందం, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

హొళగుందలో బడికొక కన్నడ కార్యక్రమం

విశాలాంధ్ర -హొళగుంద: స్థానిక పభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆంధ్ర ప్రదేశ్ గుళ్యం ఇరే మఠం కుమారస్వామి కన్నడ సంఘం ఆధ్వర్యంలో బడికొక కన్నడ కార్యక్రమం జరిగింది. బడికొక కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ప్రవీణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నడ అధ్యాపకుడు జె.చెన్న బసయ్య స్వామి ఉపన్యాసిస్తూ కన్నడ పూర్వం సంఘం నాయకులు శ్రీధర్ గద్దే సిద్ధ బసప్ప కన్నడ భాషా అభిమానిగా పేరు పొందారని కొనియాడారు. కన్నడ భాషాభివృద్ధి కోసం ఎన్నో సేవలు చేశారని, ప్రజాసేవ కోసం సొంత ఖర్చులతో రూ.36 లక్షలు ఖర్చు చేయడం గొప్ప సంగతి అన్నారు. మండల కన్నడ యువక సంఘం నాయకుడు హెచ్.శివ శంకర గౌడ, రిటైర్డ్ హెడ్మాస్టర్ గాదలింగప్ప, తదితరులను ఘనంగా సన్మానించారు. సరసతి యాగలొల్లె అనే కన్నడ సామాజిక నాటకం ప్రదర్శించారు. సామాజిక నాటకం విద్యార్థులకు, అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు, ప్రజలకు ఎంతో ఆకట్టుకుంది. కార్యక్రమంలో బడికొక కన్నడ కార్యక్రమం సంఘం అధ్యక్షుడు వై.ముత్తన్న, కన్నడ సంఘం నాయకుడు రచ్చ శివ శంకర గౌడ, రిటైర్డ్ హెడ్మాస్టర్ గాదిలింగప్ప, శకుంతలమ్మ, కన్నడ ఉపాధ్యాయులు హెచ్‌వై శేషాద్రి, పాండు రంగప్ప, శరణప్ప, నాగరాజ్ శెట్టి, జంబు నాత, గిద్దయ్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా ముద్దం నాగ నవీన్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యునిగా ముద్దం నాగ నవీన్ ని ఎన్నుకున్నట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ సూపరెంట్ జమున కుమారి, మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ముద్దం నాగ నవీన్ కు కలెక్టర్ ఉత్తర్వులను చేతికి అందజేశారు. ఈ సందర్భంగా ముద్దం నాగ నవీన్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎంపిక చేసిన జిల్లా అధికారులకు, రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, తన వెంట ఉండి ధైర్యమిచ్చిన మిత్రులు, శ్రేయోభిలాషులు రాజేష్, షబ్బీర్, షాకీర్, అక్బర్, అలీలకు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా ద్వాదశి పర్వదిన వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిల క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం ద్వాదశి సందర్భంగా మేనేజర్ మురళీధరన్, ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాలన్ స్వామి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. శ్రీ ప్రహ్లాద వరద స్వామి, గోదాదేవి, ఆండాళ్ అమ్మవారు, శ్రీదేవి భూదేవి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు అభిషేకం తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరో కన్స్ట్రక్షన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, రాష్ట్ర సబ్క జనరల్ సెక్రటరీ, అహెూబిలం బలిజ అన్నదాన సత్రం గౌరవ అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ ఉత్సవ పల్లకిని మోసారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని వర్ధంతి

విశాలాంధ్ర - చాగలమర్రి : భారత మాజీ ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధులు లాల్‌బహుదూర్ శాస్త్రి వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జిల్లా టీడీపీ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు యాదవ్ నివాసంలో మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "జై జవాన్ జై కిసాన్" యుద్ధ సమయంలో బాగా ప్రాచుర్యంలోనికి వచ్చి ప్రస్తుత కాలం వరకు ప్రజల హృదయాల్లో గుర్తుండి పోయేలా నిలిచిపోయారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు,వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి,టైలర్ చోటు, మహబూబ్ బాష, బాల దస్తగిరి, కశినేని ఓబులేసు, అబ్దుల్లా, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మండల కన్వీనర్‌గా కారం నాగరాజు

విశాలాంధ్ర-పత్తికొండ: వైసీపీ మండల కన్వీనర్‌గా మండలంలోని వందికోన గ్రామానికి చెందిన కారం నాగరాజు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ మండల కన్వీనర్‌గా రెండోసారి తమను ఎంపిక చేయడం పట్ల మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాయల మహిళలు.. రంగ వల్లులు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలు నగర బలిజ సంఘం ఆధ్వర్యంలో కర్నూలు ఎ.క్యాంప్ మాంటిస్సోరి స్కూల్ గ్రౌండ్ లో రాయల మహిళా సంఘం నిర్వహించిన రాయల మహిళలు - రంగ వల్లులు కార్యక్రమంలో దాదాపు యాభై మంది మహిళలు పోటీలో పాల్గొన్నారు. ప్రథమ బహుమతి లక్ష్మీ దేవి, ద్వితీయ బహుమతి ఉమా పార్వతి తృతీయ బహుమతి లీలావతి కైవసం చేసుకున్నారు. గాయత్రి, దివ్య, లక్ష్మి ముగ్గురు కన్సొలేషన్ బహుమతులు పొందారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు పార్టిసిపేషన్ బహుమతి లభించింది. టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, మహేంద్ర ఆటోమోటివ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేశ్వరి, ప్రముఖ కాంట్రాక్టర్ ఉలిందకొండ వెంకటరమణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కర్నూలు బలిజ సంఘం అధ్యక్షుడు లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యక్షుడు ఈశ్వర్ కుమార్, గౌరవ సలహాదారులు సోమశేఖర్, శోభన్‌బాబు పాల్గొన్నారు.

శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారికి చక్ర స్నానం

విశాలాంధ్ర - బేతంచెర్ల : ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా పుష్య శుద్ధ ద్వాదశి శనివారం ఉదయం ఆలయ వేద పండితులు జ్వాల చక్రవర్తి, కల్యాణ చక్రవర్తి ఆలయ అర్చక బృందం చతుస్థానార్చన, బలిహారణ, మహాపూర్ణాహుతి, మహాకుంభప్రోక్షణలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాల్లో అత్యంత ముఖ్య ఘట్టమైన శ్రీదేవిభూదేవి సమేత స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ ఉప కమిషనర్ ఎం.రామాంజనేయులు దంపతుల ఆధ్వర్యంలో చక్ర స్నానమును మద్దిలేరు వాగు కోనేరు నందు నిర్వహించారు.

విద్యుత్ కాంతుల అలంకరణలో తెప్పోత్సవం: మద్దిలేరు వాగు కోనేరులో సాయంత్రం విద్యుత్ కాంతుల శోభతో, వివిధ అలంకరణలో శ్రీ స్వామిఅమ్మవార్ల తెప్పోత్సవం కన్నుల పండువగా వేదపండితులు ప్రత్యేక పూజలతో అంగరంగవైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కమనీయంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని మద్దూరు గ్రామంలో వెలసిన అత్యంత మహిమానిత్వమైన ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వెంకటేశ్వర స్వామి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, అర్చన, కలశపూజ, హెూమం, మహామంగళ హారతి నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవిలను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ వేదికపై ఆసీనులను చేశారు. వేద పండితులు కిశోర్ శర్మ,సాయి శ్రవణ్,భరద్వాజ,అభినయ శర్మ, వంశీధర్ శర్మల వేదమంత్రాలు, మేళతాళాలు, డప్పు వాయిద్యాల మధ్య కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ శాఖ ఈఓ నరసయ్య, భక్తులు పాల్గొన్నారు.

శ్రీశైల మల్లన్నకు వార్షిక ఆరుద్రోత్సవం

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైల మహా క్షేత్రంలో మల్లికార్జున స్వామి వారి వార్షిక ఆరుద్రోత్వాన్ని పురస్కరించుకొని 12వ తేదీ రాత్రి 10 గంటల నుండి స్వామివారికి మహన్యాస పారాయణ లింగోద్భావకాల ఏకాదశ రుద్రాభిషేకము అన్నాభిషేకము 13వ తేదీ తెల్లవారు జామున నంది వాహనంపై గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని కార్య నిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు తెలిపాడు. ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండపంలో ఉత్తరముకంగా వేంచింపచేయించి ప్రత్యేక పూజలు అనంతరం స్వామి అమ్మవారి ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులకు కల్పించి గ్రామోత్సవానికి తోడుకొని రావటం జరుగుతుంది గ్రామోత్సవానంతరం ఉదయం 6గంటల నుండి స్వామి అమ్మ వాళ్ళ దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. వార్షిక ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి అమ్మవార్ల ఉత్తరద్వార దర్శనాన్ని దర్శించుకుని భక్తులు స్వామి అమ్మవార్లకుపాకటాక్షాలు పొందాలని ఆలయ అధికారులు తెలిపారు.

ఊపందుకున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు ఫయాజ్ ఆదేశాల మేరకు నంద్యాల టౌన్ వైఎస్సార్ నగర్ 38వ వార్డు నందు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చివరి దశలో వార్డు ఇన్చార్జి తాటికొండ బుగ్గరాముదు ఆధ్వర్యంలో రెండు రోజుల లోపు దాదాపు 500 సభ్యత్వాలు పూర్తి చేశారు. తాటికొండ మహేష్ బాబు,వడ్డే నాగేంద్ర, ఇమామ్ హుస్సేన్, జాఫర్, హుస్సేన్, రమణ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్పీటీసీ మృతికి సంతాపం

విశాలాంధ్ర - చాగలమర్రి: చాగలమర్రి పట్టణంకు మాజీ ఎమ్పీటీసీ హమీదాబేగం (60) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నంద్యాల జిల్లా టీడీపీ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు మాజీ ఎమ్పీటీసీ మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

యూటీఎఫ్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన మంత్రి బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లె : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటీఎఫ్ 2025 నూతన క్యాలెండర్‌ను, డైరీని, ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్స్ ను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆవిష్కరించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బనగానపల్లె యుటిఎఫ్ మండలాధ్యక్షుడు ఎన్.ప్రతాప్, జిల్లా సహాధ్యక్షులు కే సత్య ప్రకాశం, జిల్లా ఆడిట్ కన్వీనర్ యు దస్తగిరిల ఆధ్వర్యంలో బీసీ జనార్దన్ రెడ్డి క్యాలెండర్, డైరీని ఆవిష్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం 50 ఏళ్లుగా ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. అనంతరం బీసీ రాజారెడ్డి కార్యాలయంలో మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ మెంబర్లు నాగరాజు, సతీష్ కుమార్ ,విజయ్ కుమార్, కృష్ణయ్య, సుధాకర్, సన్నన్న, పూజారి శ్రీనివాసులు, మనోహర్, కే గోపాల్, వెంకటేశ్వర చారి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృత దేహానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహానికి పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు అంతక్రియలు నిర్వహించారు. వివరాలలోకి వెళితే.. మంత్రాలయం మండలం తుంగభద్ర రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి సిమెంటు దిమ్మెకు ఉరివేసుకుని మృతి చెందడం జరిగింది. ఉదయం పొలం పనులకు వెళ్ళే కొంతమంది వ్యక్తులు చూసి మాధవరం పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసి విచారించారు. తాను ఒక అనాధగా బిక్షాటన చేస్తూ తిరుగుతుంటాడని తేలడంతో వీఆర్వో పరిశీలించి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో శవ పరీక్ష నిర్వహించడం జరిగింది. అనంతరం మాధవరం పోలీసులు పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న, సభ్యుల సంతకాలు తీసుకుని ఎమ్మిగనూరు పట్టణంలోని స్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ సంఘటనతో పట్టణ ప్రజలు మానవత్వం ఇంకా మనుషులలో బ్రతికే ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డా.కామళే గణేష్, పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న, అధ్యక్షులు ప్రతిభ భారతి, జిల్లా అధ్యక్షులు సాతర్ల ప్రసాద్, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు యం. మహానంది, పట్టణ అధ్యక్షులు అబ్రహం, మాధవరం పోలీసులు తదితరులు పాల్గొన్నారు.